సంపుటి :02 సంచిక :145 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

"అక్షర దర్బార్"

... ఇప్పుడు ప్రతి క్లిక్ వెనక ఓ సత్యం ఉంది.

స్కాన్ చేయండి!

## 31 నుంచి మీనాక్షి పాదయాత్ర

- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా
- ఆగస్ట్ 6 వరకు కొనసాగింపు
- దారిపొడుగునా శ్రమదానం, కాంగ్రెస్ శ్రేణులతో సమావేశాలు

02



సోమవారం 28, జూలై 2025



## విశ్లేషణాత్మక వార్తలను రాయాలి

జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

02

# క్లారిటీ

సిరికొండ అనుభవాన్ని రాష్ట్రస్థాయిలో పార్టీ వాడుకుంటుందన్న కేటీఆర్

పార్టీ బాధ్యతలు గండ్రకేనని చెప్పినట్లు సాగిన కేటీఆర్ పర్యటన

- పార్టీలో అందరిని కలుపుకుపోవాలని వెంకటరమణారెడ్డికి సూచన
- కేటీఆర్ పర్యటనలో ఎక్కడా కనబడని మధుసూదనాచారి
- గండ్ర శిబిరంలో నూతనోత్సాహం... సిరికొండ అనుచరుల నారాజ్
- భూపాలపల్లి నియోజకవర్గంలో కేటీఆర్ పర్యటనపై ఆసక్తికర చర్చ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పర్యటన భూపాలపల్లి శాసనసభ నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శిబిరంలో జోష్ నింపింది. గండ్ర వెంకట రమణారెడ్డి మద్దతు దారులు, అనుచరులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇదిలా ఉంటే ఎమ్మెల్సీ, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి శిబిరంలో నారాజ్ కలిగించింది. భూపాలపల్లి నియోజకవర్గంలోని ఈయన మద్దతుదారులు, అనుచరులను నిరుత్సాహపరిచింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యటించిన విషయం తెలిసిందే. మొదట మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట వద్ద మాజీ సర్పంచి కొడారి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన కేటీఆర్ ఆ తర్వాత మొగుళ్లపల్లిలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మొగుళ్లపల్లి నుంచి చిట్యాల మండల కేద్రం మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చేరుకున్న కేటీఆర్ ఇక్కడ జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి హాజరయ్యారు.

- అక్షరదర్బార్, మొగుళ్లపల్లి

02



## స్థానిక ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట

- బీజేపీలో బీసీలకు ప్రాధాన్యం
- స్థానిక ఎన్నికల్లో మేం వారికి 42 కోటా కేటాయిస్తాం..
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

05

ప్రధాని మోదీ చిత్తశుద్ధితో బీసీల కోసం పనిచేస్తున్నారని, మోదీ స్ఫూర్తితోనే తెలంగాణలో బీజేపీ బీసీలకు ప్రాధాన్యం ఇస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పష్టం చేశారు. బీసీ కమిషన్ తీసుకొచ్చింది మోదీనేనని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో నాటి సీఎం కేసీఆర్గ ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు కేటాయిస్తామన్నారని, కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. కేసీఆర్ సమగ్ర కుల సర్వే చేపట్టి కూడా, వాటిని నివేదిక బయటపెట్టలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కానీ.. కేసీఆర్ 52 శాతం మంది కంటే ఎక్కువగా ఉన్నారని అసెంబ్లీలో నోరుజారారని, వెంటనే సముదాయించుకుని కేవలం 38 శాతం మాత్రమే బీసీలు ఉన్నారని చెప్పాలని చూసి దొరికిపోయారన్నారు. - అక్షరదర్బార్, హైదరాబాద్



## సిగాచీ ఘటనపై స్పష్టత ఇవ్వాలి

02

- చనిపోయిన వారికి ఎంత పరిహారం ఇచ్చారో చెప్పాలి..
- మాజీ మంత్రి హరీశ్‌రావు

సిగాచీ ప్రమాదంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మృతుల కుటుంబాలకు ఇప్పటికీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వలేదని ఆయన అన్నారు. సోమవారం ఆయన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

- అక్షరదర్బార్, హైదరాబాద్



## కేటీఆర్.. నువ్వో బచ్చా గానివి

- రాజకీయ అవగాహన లేని వ్యక్తివి మా ప్రభుత్వాన్ని దున్నపోతు ప్రభుత్వమంటావా..

- పదేళ్లు అధికారంలో ఉండి వందలాది మంది ఆత్మహత్యలకు కారణమైంది మీరు
- త్వరలోనే పూర్తి వివరాలతో మీడియా ముందుకు వస్తా
- మీ ప్రభుత్వ పాలనలో మా నాయకులు కోటగిరి సతీష్ గౌడ్,
- బండ శ్రీకాంత్, కురిమిళ్ల శ్రీనివాస్ లపై అక్రమ కేసులు పెట్టించింది మీరు కాదా
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

04



# 20శాతం వర్షపాతం లోటు

- వారం రోజుల వర్షా నికి బ్రేక్
- రాష్ట్రవ్యాప్తంగా ఐదు జిల్లాల్లో వర్షా భావ పరిస్థితులు
- మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల సరసన జనగామ
- రాష్ట్రంలో ఇప్పటికీ సాధారణ వర్షపాతమే !

**అక్షరదర్బార్, జనగామ:** ఎడతెరిపి లేకుండా వారంరోజులుగా కురుస్తున్న వర్షాలకు సోమవారం కాస్త బ్రేక్ పడింది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో ఉన్న రైతులకు తాజా వర్షాలు భారీ ఊరటనిచ్చాయి. ప్రస్తుత గణాంకాలు సాధారణ స్థితిలో ఉన్నా, మరిన్ని వర్షాలు కురవాల్సిన అవసరముందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం నైరుతి సీజన్ వర్షపాత గణాంకాలు పరిశీలిస్తే... జూలై 27వరకు రాష్ట్రంలో కురవాల్సిన సాధారణ వర్షపాతం 33.40 సెంటీమీటర్లు కాగా, నమోదైన వర్షపాతం 33.68 సెంటీమీటర్లు. నెలాఖరు నాటికి 35.81 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. రెండ్రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టినా, రేపట్నుంచి వర్షాలు మోస్తరుగా కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. సీజన్ ప్రారంభం నుంచి దాదాపు ఆరువారాల వరకు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రాష్ట్రంలో సగటు వర్షపాతం తీవ్ర లోటులో ఉంది. గతవారం రోజులుగా కురిసిన వర్షాలతో వర్షపాత గణాంకాలు అమాంతం పైకిలేచాయి. అయినా, ఐదు జిల్లాల్లో ఇప్పటికీ లోటు వర్షపాతమే ఉంది. మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, జనగామ జిల్లాల్లో 20శాతం పైబడి లోటులో ఉన్నట్టు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. లోటు వర్షపాతం ఉన్న మండలాల్లోఅత్యధికం ఉత్తర ప్రాంత జిల్లాల్లోనే ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు పంటల సాగుపై తీవ్ర ప్రభావాన్నే చూపునున్నాయి. సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో 20శాతం పైబడి వర్షాలు కురవడంతో ఆయా జిల్లాలు అధిక వర్షపాతం కేటగిరీలో ఉన్నాయి. మిగిలిన 23 జిల్లాల్లో వర్షపాత గణాంకాలు సాధారణ స్థితిలో నమోదయ్యాయి.

**నేడు.. రేపు తేలికపాటి వానలు**

రాష్ట్రంలో రానున్న సోమ, మంగళవారం తేలికపాటి వర్షాలు నమోదవుతాయని వాతావరణ శాఖ సూచించింది. ప్రస్తుతం రుతుపవన ద్రోణి బికనీర్, కోట, వాయువ్య మధ్యప్రదేశ్ దాని పరిసరాల్లో కొనసాగుతోంది. దీని ప్రభావం రాష్ట్రంపై పెద్దగా లేదని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రానికి తక్కువ ఎత్తులో బలమైన గాలులు వీస్తున్నాయి, సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు, ఒకట్రెండు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదు కావొచ్చని అధికారులు చెబుతున్నారు. ఉత్తర ప్రాంత జిల్లాల్లోని కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.



# 31 నుంచి మీనాక్షి పాదయాత్ర

- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా
- ఆగస్ట్ 6 వరకు కొనసాగింపు
- దారిపొడుగునా శ్రమదానం, కాంగ్రెస్ శ్రేణులతో సమావేశాలు

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈనెల 31 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నారు. అప్పటి నుంచి ఆగస్టు 6 వరకు ఈ పాదయాత్ర జరుగనున్నది. వీరి పర్యటన ఆరు జిల్లాల్లో ఉంటుంది. వీరు ఎక్కడ, ఏ రోజు పర్యటన చేస్తే.. అక్కడే రాత్రి బస చేయనున్నారు. కార్యక్రమాల సమన్వయకర్తలుగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ (ఎమ్మెల్యే), శంకర్ నాయిక్ (ఎమ్మెల్సీ), డాక్టర్ కేతోరి వెంకటేష్, జులురు ధనలక్ష్మి, డాక్టర్ పులి అనిల్ కుమార్ వ్యవహరించనున్నారు.

**షెడ్యూల్ ఇలా**

- జూలై 31: రంగారెడ్డి జిల్లా పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్ర
- ఆగస్ట్ 1: రంగారెడ్డి జిల్లా పరిగి ప్రాంతంలో ఉదయం 11 గంటలకు శ్రమదానం, మధ్యాహ్నం 3 గంటలకు వర్కర్ల మీటింగ్
- ఆగస్ట్ 1 సాయంత్రం: మెదక్ జిల్లా అంధోల్ (ఎస్సీ) నియోజకవర్గంలో పాదయాత్ర
- ఆగస్ట్ 2: శ్రమదానం, పార్టీ మీటింగ్ తర్వాత – నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలో సాయంత్రం పాదయాత్ర
- ఆగస్ట్ 3: ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ (ఎస్‌టి) నియోజకవర్గంలో కార్యక్రమాలు
- ఆగస్ట్ 4: కరీంనగర్ జిల్లా చొప్పదండి (ఎస్సీ) నియోజకవర్గంలో పాదయాత్ర
- ఆగస్ట్ 5: వరంగల్ జిల్లా వర్ధన్నపేట (ఎస్సీ) నియోజకవర్గంలో పాదయాత్ర
- ఆగస్ట్ 6: ఉదయం శ్రమదానం, మధ్యాహ్నం వర్కర్ల మీటింగ్

# క్లారిటీ



## పార్టీ బాధ్యతలు గండ్రకేనని చెప్పినట్లు సాగిన కేటీఆర్ పర్యటన

- సిరికొండ అనుభవాన్ని రాష్ట్రస్థాయిలో పార్టీ వాడుకుంటుందన్న కేటీఆర్
- పార్టీలో అందరిని కలుపుకుపోవాలని వెంకటరమణారెడ్డికి సూచన
- కేటీఆర్ పర్యటనలో ఎక్కడా కనబడని మధుసూదనాచారి
- గండ్ర శిబిరంలో నూతనోత్సాహం... సిరికొండ అనుచరుల నారాజ్
- భూపాలపల్లి నియోజకవర్గంలో కేటీఆర్ పర్యటనపై ఆసక్తికర చర్చ

అక్షరదర్బార్, మొగుళ్లపల్లి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పర్యటన భూపాలపల్లి శాసనసభ నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శిబిరంలో జోష్ నింపింది. గండ్ర వెంకట రమణారెడ్డి మద్దతు దారులు, అనుచరులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇదిలా ఉంటే ఎమ్మెల్సీ, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి శిబిరంలో నారాజ్ కలిగించింది. భూపాలపల్లి నియోజకవర్గంలోని ఈయన మద్దతుదారులు, అనుచరులను నిరుత్సాహపరిచింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యటించిన విషయం తెలిసిందే. మొదట మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట వద్ద మాజీ సర్పంచి కొడారి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన కేటీఆర్ ఆ తర్వాత మొగుళ్లపల్లిలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మొగుళ్లపల్లి నుంచి చిట్యాల మండల కేంద్రం మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చేరుకున్న కేటీఆర్ ఇక్కడ జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి హాజరయ్యారు.

**- పార్టీలో రెండు గ్రూపులు**

అయితే కేటీఆర్ భూపాలపల్లి పర్యటన ఖరారు అయినప్పటి నుంచి ఈ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ చోటుచేసుకుంది. ఎందుకంటే ఈ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ లో రెండు గ్రూపులు పనిచేస్తున్నాయి. వీటిలో ఒకటి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిది కాగా మరొకటి శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనచారిది. నియోజకవర్గంలో ఈ రెండు గ్రూపుల మధ్య విభేదాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. పార్టీ ఒకటే అయినప్పటికీ ఈ రెండు గ్రూపులు వేరువేరుగా పనిచేస్తున్నాయి. భవిష్యత్తులో నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను పార్టీ అధిష్టానం తమ నాయకుడికే అప్పగిస్తుందని గండ్ర వెంకట రమణారెడ్డి వర్గం, లేదు తమ నాయకుడికే అప్పగిస్తుందని మధుసూదనాచారి వర్గం వాదిస్తున్న పరిస్థితి. ఈ క్రమంలో ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గంలో కేటీఆర్ పర్యటన సాగింది. ఈ పర్యటనలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నీ తానై వ్యవహరించారు.

**- కనపడని సిరికొండ**

కేటీఆర్ పర్యటనలో ఎక్కడ కూడా భూపాలపల్లి నియోజకవర్గంలో ఆదివారం మధుసూదనాచారి కనపడలేదు. ఉమ్మడి జిల్లాలోని బీఆర్ఎస్ నేతలు పలువురు కేటీఆర్ పర్యటనలో పాల్గొన్నారు. మధుసూదనాచారి మాత్రం ఆద్యంతం కనబడలేదు. భూపాలపల్లి నియోజకవర్గంలో కేటీఆర్ పర్యటనపై ఆహ్వానం లేదని, అందుకే కేటీఆర్ పర్యటనలో సిరికొండ పాల్గొనలేదని ప్రచారం జరుగుతుంది. అంతేకాదు కేటీఆర్ పర్యటనను పురస్కరించుకొని నియోజకవర్గంలో వెలిసిన ఫ్లెక్సీల్లో కొన్నింటిలో మధుసూదనాచారి ఫోటో కూడా కనబడలేదు. దీనికితోడు కేటీఆర్ మొగుళ్లపల్లి, భూపాలపల్లిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశాల్లో నియోజకవర్గం నాయకత్వంపై క్లారిటీ ఇచ్చినట్లుగానే వ్యవహరించినట్లు కనపడింది. పార్టీలో గ్రూపులు, విభేదాల వల్ల నష్టం జరుగుతుందని కార్యకర్తలు తమ స్పీచ్ లో పేర్కొనడంపై స్పందించిన కేటీఆర్ శాసనసభ మాజీ స్పీకర్ మధుసూదనాచారి అనుభవాన్ని రాష్ట్రస్థాయిలో పార్టీ వాడుకుంటుందని, భూపాలపల్లి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పార్టీలో అందరిని కలుపుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. దీంతో భూపాలపల్లి నియోజకవర్గంలో పార్టీ ఇన్చార్జిపై కేటీఆర్ స్పష్టత ఇచ్చినట్లేనని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వర్గీయులు భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు కేటీఆర్ పర్యటన జరగడం, పర్యటనలోని తాజా పరిణామాలను పరిశీలిస్తే నియోజవర్గంలో గండ్ర వెంకటరమణారెడ్డికే ఇంచార్జి బాధ్యతలని కేటీఆర్ చెప్పినట్లు ఉందని వెంకటరమణారెడ్డి శిబిరంలో ఆనందం వెల్లివిరుస్తుంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని సిరికొండ మధుసూదనాచారి శిబిరంలో నిరుత్సాహం చోటుచేసుకుంది.

# సిగాచీ ఘటనపై స్పష్టత ఇవ్వాలి

- చనిపోయిన వారికి ఎంత పరిహారం ఇచ్చారో చెప్పాలి..
- మాజీ మంత్రి హరీశ్‌రావు



అక్షరదర్బార్, హైదరాబాద్: సిగాచీ ప్రమాదంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మృతుల కుటుంబాలకు ఇప్పటికీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వలేదని ఆయన అన్నారు. సోమవారం ఆయన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... "సిగాచీ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. కానీ ఇప్పటికీ కొన్ని కుటుంబాలకు కేవలం రూ.లక్ష మాత్రమే ఇచ్చారు. మిగిలినవారు ఎంతమంది? ఎవరికి ఎంత ఇచ్చారు? అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. బాధిత కుటుంబాలు అధికారులు పట్టించుకోవడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. పరిహారం విషయంలో స్పష్టమైన నివేదిక ఇవ్వాలని, ఎన్ని కుటుంబాలకు ఎంత ఇచ్చారో అధికారికంగా వెల్లడించాలని" హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# లోపాలపై కలెక్టర్ ఆగ్రహం

## సోమిరెడ్డి పట్టణ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



అక్షరదర్బార్, కాజీపేట: హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ సోమవారం సోమిడి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈరోజు ఎంతమందిని పరీక్షించారు, ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసిన వివరాలను, అలాగే ఈ ఔషధీ పోర్టల్ లో నమోదు చేసిన మందుల వివరాలను , సెంట్రల్ మెడికల్ స్టోర్ నుంచి అందుకున్న మందుల వివరాలను, ఇష్యూ చేసిన వివరాలను, స్టోర్ లో ఉన్న మందులను పరిశీలించారు. టీబీ ముక్త్ అభియాన్ లో ఎంత మందిని పరీక్షించారు , ఏ ఏ హై రిస్క్ గ్రూపుల వారిని పరీక్షించారు, వారి వివరాల నమోదు, పీహెచ్సీలో నమోదు చేసిన గర్భిణీల వివరాలు, వారికి ఇచ్చిన ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రల వివరాలు, తీవ్ర రక్తహీనతతో ఉన్నవారికి ఐరన్ సూక్రోస్ ఇంజక్షన్ ఇచ్చిన వివరాలు, ఎన్సీడీలో బిపీ, షుగర్ నిర్ధారణ, మందుల పంపిణీ, పేషంట్ బుక్లెట్ లో నమోదు చేస్తున్న ఫాలో అప్ వివరాలను పరిశీలించారు. టీబీ హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ ఎక్కువ సంఖ్యలో నిర్వహించాలన్నారు. ఏఎన్ఎం, ఆశలు క్షేత్రస్థాయిలో వారు చేసే కార్యక్రమాలు, ఆన్లైన్లో నమోదు చేస్తున్న వివరాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైన గర్భిణీ స్త్రీలకు ఏ సేవలు అందిస్తున్నారు, ప్రసవానంతర సేవలను ఏ విధంగా అందిస్తున్నారు, వాటికి సంబంధించిన వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో తెలుసుకున్నారు.

సమయపాలన, రికార్డుల నిర్వహణ, ఆన్లైన్ నమోదులో లోపాలపై సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య, డాక్టర్ అనిత, డెమో వి అశోక్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## సీఐని సన్మానించిన ఆదివాసీ సంఘాల నాయకులు

అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం : వెంకటాపురం మండల నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ముత్యం రమేష్ ను సోమవారం ఆదివాసీ సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. 5వ ఏజెన్సీ ప్రాంతం ఆదివాసీ హక్కులు, చట్టాలు, జీ.వో లను పరిరక్షించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు చింత సోమరాజు, పూనెం రామచంద్రరావు, పర్శిక సతీష్, రేగ గణేష్, కనితి వెంకటకృష్ణ, గుర్రపు రామారావు, పసుపులేటి గిరిబాబు, తాటి లక్ష్మణ్, పాయం కృష్ణ, యాలం సాయి తదితరులు పాల్గొన్నారు.




## తిరుమలపూర్ లో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం తిరుమలపురం గ్రామానికి చెందిన పెల్లి రవి ( 42) ఉరి వేసుకుని సోమవారం తెల్లవారే సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రోజున రాత్రి ఎవరినో తిడుతూ ఉండగా అతని భార్య కోమల గొడవ వద్దని చెప్పి ఇంట్లో పడుకోబెట్టి తన కూతురు కొడుకుతో సహా ఇంటి ముందున్న షెడ్డులో పడుకున్నారు. అర్ధరాత్రి సమయంలో రవి కొడుకు విశ్వంత్ మూత్రం వస్తుందని తన తల్లి కోమలను లేపగా ఆమె ఇంట్లోకి వెళ్లి సెల్ ఫోన్ లైట్ వేయగా రవి ఇంట్లో ఉన్న అడ్డువాసానికి తెలుపు రంగు చున్నితో ఉరేసుకొని ఉన్నాడని అది చూసి అరవగా ఇంటిపక్కల వారు వచ్చి చూడగా రవి అప్పటికే చనిపోయి ఉన్నాడని వారు తెలిపారు. మృతుడు తల్లి లింగమ్మ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై జీ శ్రవణ్ కుమార్ తెలిపారు.





# క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

- బాలాజీ స్కూల్ ప్రిన్సిపాల్ పీ రాజేంద్రప్రసాద్
- జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో బిట్స్ విద్యార్థులకు పతకాలు

అక్షర దర్బార్, నర్సంపేట : చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పీ.రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో హనుమకొండలోని జె .ఎన్ .ఎస్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్- 2025 పోటీలలో పథకాలు సాధించిన బిట్స్ విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ పోటీలలో జిల్లా నుండి 10 పాఠశాలల నుండి 400 మంది అథ్లెట్స్ సీనియర్ (అండర్ 12 ఇయర్స్ )జూనియర్ (అండర్ 10 ఇయర్స్) విభాగాలలో పాల్గొనగా, బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు సీనియర్, జూనియర్ విభాగాలలో 30 మంది విద్యార్థులు పాల్గొని 17 మంది విద్యార్థినీ విద్యార్థులు మెడల్స్ సాధించారని తెలిపారు. క్రీడలు శారీరక శ్రమతో కూడిన పోటీలు క్రీడల వల్ల శారీరక దారుఢ్యమే కాకుండా మనసు ఏకాగ్రత, పట్టుదల, చురుకుదనం ఉంటుందనన్నారు. క్రీడా స్ఫూర్తితో ఎన్నో విజయాలు సాధించగలమని తెలిపారు. దేశం గర్వపడేలా మరెన్నో విజయాలను సాధించాలని కోరారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. అనంతరం శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు భవాని చంద్, పార్వతి, వినోద్, గోపి సతీష్, అరుంధతి , రాజీవ్ లను అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పతకాలు సాధించిన విద్యార్థులు వీరే

అండర్ 10లో డీ రిత్విక స్టాండింగ్ బోర్డు జంప్ విభాగంలో, 60 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్. యాకూబ్ నాయక్ కాంస్య పతకాన్ని సాధించారు. అండర్ 12 విభాగం లో బాలురు లాంగ్ జంప్.హై జంప్ లో జి .ప్రణయ్ డి. నవదీప్ సాయి గోల్డ్ మెడల్, బాలికల విభాగంలో భాను రజత పతకం, బి .వర్షిత కాంస్య పతకం, 60 మీటర్ల పరుగు పందెంలో నేహా వర్ధిని గోల్డ్ మెడల్ బి .లాస్య సిల్వర్ మెడల్ లాంగ్ జంపులో వి. వర్షిత కాంస్య పతకం




సాధించారు. అండర్ 14 బాలికలు విభాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో వి.రసజ్ఞ బంగారు పతకం, లాంగ్ జంప్ విభాగంలో కే .శ్రీనిత రజత పతకం, 600 మీటర్ల పరుగు పందెంలో ఎం .చరణ్య కాంస్య పతకం సాధించారు. బాలుర విభాగంలో ఎ.జస్వంత్ బంగారు పతకం జి .ముఖేష్ రజత పతకం బి హర్షవర్ధన్ కాంస్య పతకం సాధించారు. ఎం. సాయిరాం 60 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, ఎం .చరణ్ లాంగ్ జంప్ లో కాంస్య పతకం, బి .శివకుమార్ బంగారు పతకం సాధించారు. అండర్ 16 బాలుర విభాగంలో 600 మీటర్ల పరువు పందెం బి .అభిలాష్ బంగారు పతకం, షాట్ పుట్ విభాగంలో బి. కుమార్ కాంస్య పతకం, జావలిన్ త్రో విభాగంలో బి .మహారత్ కాంస్య పతకం సాధించాడు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం : కుటుంబ పెద్దను కోల్పోయి అనాథలుగా మారిన వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామానికి చెందిన రేగా బక్కయ్య కుటుంబాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వర రావు, బీసీ సంక్షేమ సంఘం మండల కార్యదర్శి బట్టా నాగేందర్ లు పరామర్శించి 3000 రూపాయల నగదుతో పాటు 50 కిలోల బియ్యం బస్తా ను అందచేసి చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కాగా తండ్రి కోల్పోయి అనాథలుగా మారిన కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం అందించినందుకు గానూ గ్రామస్తులు, పలువురు దాతలను అభినందించారు. కార్యక్రమంలో పొనగంటి కృష్ణారావు, సోలం సుధాకర్, మంచెర్ల నాగరాజు, బంద రాములు, బట్ట మోహన్రావు, దర్రాజు కృష్ణమూర్తి, కుంట సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షునికి సన్మానం



అక్షర దర్బార్, పరకాల : ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల జిల్లా పోరం అధ్యక్షుడిగా ఎన్నికైన పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డిని సోమవారం పరకాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పరకాల కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు పంచగిరి జయమ్మ, చిన్నాల గోనాథ్, ఎండి రంజాన్ అలీ, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్ కుమార్, పసుల రమేష్, దుబాసి వెంకటస్వామి, బుర్ర రాజమౌళి, నల్లెల్ల అనిల్ కుమార్, మెరుగు శ్రీశైలం, బండి సదానందం గౌడ్, మడికొండ శ్రీను, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల ప్రజల చూపు బీజేపీ వైపే

*- బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్ రెడ్డి*


అక్షర్, దర్బార్, నర్సంపేట : గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాధవరెడ్డిలపై నర్సంపేట నియోజకవర్గ ప్రజలు నమ్మకం కోల్పోయరని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్ పార్టీలకు చెందిన 45 కుటుంబాలు మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ సమక్ష్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి రాణా ప్రతాప్ రెడ్డి కమలం కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పల్లెలు ఈమాత్రం పరిశుభ్రంగా ఉండాడానికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమన్నాడు. రేషన్ బియ్యం, రైతులకు అతి తక్కువ ధరకు యూరియా బస్తా, రైతులకు పెట్టుబడికి డబ్బులు ఇవ్వడం, గ్రామాలలో శ్మశాన వాటికలు. ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు,సీసీ రోడ్ల నిర్మాణం,వీది లైట్ల ఏర్పాటు రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వామే నిధులు సమకూర్చుతున్నదని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, ప్రధాన కార్యదర్శులు మురహరి విజయ్, కిసారి



సాంభరాజు, ఉదయం జిల్లా బీజేవైఎం కార్యదర్శి ఎర్ర రాజు, మండల ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి, విజయ్ కుమార్, సీనియర్ నాయకులు మండల ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐని సన్మానించిన మెడికల్ షాప్ యూనియన్ నాయకులు

అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం : వెంకటాపురం సీఐగా బాధ్యతలు స్వీకరించిన ముత్యం రమేష్ ను వెంకటాపురం మెడికల్ షాప్ యూనియన్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మెడికల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బచ్చు.పూర్ణ చందర్రావు, వెంకటాపురం మండలం అధ్యక్షులు పట్ల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి, సహాయ కార్యదర్శి రాంబాబు, ఉపాధ్యక్షులు అంకారావు, నరహరి, సభ్యులు, జోగారావు, వెంకటేశ్వర్లు, కిషోర్, రమేష్ జయసింహ తదితరులు పాల్గొన్నారు.




## నేడు నూతన వాహనాల ప్రారంభం

*- మున్సిపల్ కమిషనర్ సుష్మ*




అక్షర దర్బార్, పరకాల : పురపాలక సంఘం పరకాలలో 15 ఆర్థిక సంఘం టైడ్ గ్రాంట్ ద్వారా 47.74 లక్షల వ్యయంతో ఒక జేసీపీ, 87.55 లక్షలతో ఆరు స్వచ్ఛ ఆటోలను కొనుగోలు చేయడం జరిగిందని పరకాల మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ మంగళవారం వాహనాలను ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలు ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కార్యాలయంలో మొక్కలు నాటి వంద రోజుల కార్యచరణలో భాగంగా మహిళా సంఘాలకు మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ స్టాల్, మహిళా ఉత్పత్తులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కార్యాలయం సిబ్బందికి దుస్తుల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## పరకాల ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవినీతి

*- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఒంటేరు చక్రి*

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ పారదర్శకంగా లేకపోవడం, అనర్హులకు మంజూరు చేయడం వెనుక పెద్ద కుట్ర జరిగిందని, అక్రమంగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ కు కలిసి వివరించిన పట్టణ యువకుడు ఒంటేరు చక్రి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులు కానీ వారికి అర్హత పత్రాలు జారి చేసిన నాయకులు, అధికారులు పేద ప్రజల సొంత ఇంటి కలని అందని ద్రాక్షగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు, అధికారులు, ఇందిరమ్మ కమిటీ నాయకులు నిజంగా అర్హులు అయిన వారికి కాకుండా అనర్హులకే ఇందిరమ్మ ఇస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. పేదలకి న్యాయం చేయాలని, అర్హులైన వారికి ఇండ్లు మంజూరు చేయాలి. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.



# దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



అక్షరదర్బార్, భూపాల్ పల్లి : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దర ఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజావాణిలో ప్రజలు 59 దరఖాస్తులను అంద చేశారని తెలిపారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్ర జావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అదనపు కల్లెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయాలకు నిలయం తెలంగాణ..

- గీతాంజలి హైస్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు

- పాఠశాల డైరెక్టర్ కొనకంచి రామకృష్ణ



అక్షర దర్బార్, మహబూబాద్ : సంస్కృతి, సాంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్రం నిలయమని గీతాంజలి పాఠశాల డైరెక్టర్ కొనకంచి రామకృష్ణ అన్నారు సోమవారం తెలంగాణలో ముఖ్యమైన పండుగ బోనాల వేడుకలను గీతాంజలి హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉత్సాహంతో బోనాలతో , సాంప్రదాయ వేషధారణతో అలంకరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొనకంచి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తేనే ఉద్యోగ భవిష్యత్తు ఉంటుంది అన్నారు. ప్రతి విద్యార్థి సంస్కృతి సాంప్రదాయాలను మరవకుండా భవిష్యత్ తరాలకు అందించేలా పాటుపడాలని ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమత , వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్, బోధన, బోధనా రహిత సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్త రోడ్లు వద్దు.. ఉన్నరోడ్లను బాగు చేయండి..

- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వీరు నాయక్



అక్షర దర్బార్, కేసముద్రం : అభివృద్ధి పేరిట కొత్త రోడ్లు వేస్తున్నామని గొప్పలు చెప్పుకొనే కాంగ్రెస్ నాయకులు, కనీసం ఉన్న రోడ్లనైనా బాగుచేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోతు వీరు నాయక్ అన్నారు. కేసముద్రం పట్టణ కేంద్రంలోని రోడ్లన్ని ధ్వంసమై ప్రజలు నరకయాతన పడుతున్నారని వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాడు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వీరు నాయక్ మాట్లాడుతూ.. ఇటీవలే మున్సిపాలిటీగా మారిన కేసముద్రానికి రోడ్డు వెడల్పులో భాగంగా కోట్ల రూపాయలు తెచ్చామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకు లకు పట్టణ రోడ్ల దుస్థితి కనబడటం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల అబద్ధపు హామీల, మాటల పై నిప్పులు చెరిగారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి రోడ్, అంబేద్కర్ సెంటర్, గాంధీ సెంటర్, మార్కెట్ బజార్, పూలే సెంటర్, పొట్టి శ్రీరాములు సెంటర్, కేసముద్రం విలేజ్ మెయిన్ రోడ్ తో సహా మొత్తం పట్టణపు రోడ్లన్నీ గుంతలు పడి, నీరు నిలిచి, వాహన చోద కులకు ఎంతో కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరమ్మతు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మాజీ జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ..మోసపు మాటలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధిపై, ప్రజల ఇబ్బందులపై కొద్దిగనైనా దృష్టి సారించాల్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, సట్ల వెంకన్న, ముత్యాల శివకుమార్, ఘణపారపు రమేష్, నల్ల కిరణ్, బాణోత్ వెంకన్న నాయక్, తౌనుపునూరి సాయి, మోడం రవీందర్ గౌడ్, రడం శీను, బిర్రు వెంకన్న, ధరావత్ బీమా, కుమారస్వామి, కమటం స్వామి, బానోత్ శీను బాదావత్ గణేష్ నాయక్, కాసు సాయి, మేకల సురేష్ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ లో అధికారుల తనిఖీలు

అక్షర దర్బార్, రేగొండ : మండలంలో యూరియా కు కొరత లేదని జిల్లా అదనపు కలెక్టర్ ఎల్.విజయ లక్ష్మి అన్నారు. సోమవారం ఆమె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి తనిఖీ చేశారు. యూరియా నిలువ, స్టాక్ రిజిస్టర్, ఈ పాస్ స్టాక్ మిషన్ నిలువ, బిల్లు బుక్కులను పరిశీలించారు. యూరియా కు కొరత లేదని రైతులు పంటల దశలను బట్టి యూరియాను వినియోగించా లని అదనపు కలెక్టర్ కోరారు. సోమవారం నాటికి సహకార సంఘంలో 1150 బస్తాల యూరియా అందుబాటులో ఉందని కావ లసిన రైతులు పట్టాపాస్ బుక్, ఆధార్ కార్డు తో సంప్రదించి తీసుకో వాలని అదనపు కలెక్టర్ విజయ నిర్మల సూచించారు. ఈ కార్యక్ర మంలో పీఏసీఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, ఎంపీడీవో వెంకటేశ్వ రరావు, మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి, సంఘం సిబ్బంది సంతోష్ పాల్గొన్నారు.



# కేటీఆర్.. నువ్వో బచ్చా గానివి..: ఎమ్మెల్యే గండ్ర

- రాజకీయ అవగాహన లేని వ్యక్తివి మా ప్రభుత్వాన్ని విమర్శిస్తావా..
- పదేళ్లు అధికారంలో ఉండి వందలాది మంది ఆత్మహత్యలకు కారణమైంది మీరు
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మీరు
- త్వరలోనే పూర్తి వివరాలతో మీడియా ముందుకు వస్తా
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



అక్షరదర్బార్, భూపాలపల్లి : కేటీఆర్ నువ్వో బచ్చా గానివి.. నీ పద్ధతి మార్చుకో.. కనీస రాజకీయ అవగాహన లేని వ్యక్తివి నువ్వు మా (సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం)ప్రభుత్వాన్ని దున్నపోతు ప్రభుత్వమంటావా అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..పదేళ్లు అధికారంలో ఉండి వందలాది మంది ఆత్మహత్యలకు కారణమైంది మీ బీఆర్ఎస్ హయాంలో కాదా అని ప్రశ్నించారు. పదేళ్ల మీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మీరు కాదా అని అన్నారు. మీ ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాల భూములను అప్పనంగా కొల్లగొట్టి లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రి చేస్తానని మాటిచ్చి చేయలేద న్నారు. అదేవిధంగా, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం లాంటి ఎన్నో అబద్ధపు హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం మీదన్నారు. భారతదేశంలో అబద్ధాలు పుట్టిందే కేసీఆర్, కేటీఆర్ ఇంట్లోనని అన్నారు. తనకు వ్యాపారాలే లేవని మాజీ ఎమ్మెల్యే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో ఉన్న నీ వ్యాపారాల చిట్టా మొత్తం తీసి, పూర్తి వివరాలతో మీడియా ముందుకు త్వరలోనే వస్తానని ఎమ్మెల్యే అన్నారు. మీ పార్టీ(బీఆర్ఎస్) నేతలను, కార్యకర్తలను మేము(కాంగ్రెస్) వేధిస్తున్నామని అంటున్నారు. మీ ప్రభుత్వ పాలనలో మా నాయకులు కోటగిరి సతీష్ గౌడ్, బండ శ్రీకాంత్, కురిమిళ్ల శ్రీనివాస్ లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించింది మీరు కాదా అని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ వాళ్లవి ఇసుక ర్యాలీలు జరుగుతున్నా యని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మీ ప్రభుత్వ హయాంలో వడ్డేపల్లి(హన్మకొండ) జీఎంఆర్ కట్టడాలకు ఇసుకను అక్రమంగా మొరంచపల్లి బ్రిడ్జి వద్ద డంప్ చేసి హన్మకొండ, హైదరాబాద్, భూపాలపల్లి కి లారీలల్లో తరలిం చింది మీరు కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. భూపాలపల్లి నియోజకవర్గానికి పదేళ్లు మీరు ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, నేను(జీఎస్సార్)ఎమ్మెల్యే గా ఉన్న 18 నెలల్లోనే ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తున్నందుకు అసూయ, ఈర్ష్య, కండ్లమంటతో తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాల పైన నా ఫోటోలు పెడితే, స్మశానవాటికల్లో సమాధుల పైన ఫోటోలు పెట్టుకున్నట్లు.. అని మాజీ ఎమ్మెల్యే మాట్లాడిన తీరు సరైనది కాదన్నారు. నియోజకవ ర్గంలో ఇప్పటివరకు సుమారు నాలుగైదు వందల కోట్ల అభివృద్ధి పనులు చేశానని, అవన్నీ పనులు త్వరలోనే పూర్తవుతాయని, ఆ పనులు పూర్తి కాకపోతే వచ్చే ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా పోటీ చేయనని ఎమ్మెల్యే అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు తప్పుడు మాటలు మానుకుంటే బాగుంటుంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పి, గుండు సున్నా వేసి విశ్రాంతినిచ్చారు. ఇప్పుడు త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని, ఆ ఎన్నికల్లో కూడా ప్రజలు మీకు పెద్ద గుండు సున్నా వేస్తారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పిప్పల రాజేందర్, మధు, రంజిత్, సాంబమూర్తి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఆందోళన కరంగా విద్యుత్ కార్మికుడు అంజి పరిస్థితి..

- కోమాలో.. విద్యుత్ ఆన్ మ్యాన్డ్ కార్మికుడు

- దాతల సహాయం కోసం ఎదురుచూపు



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన జన్నే అనిల్ అలియాస్ అంజి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అంజి సోదరుడు కృష్ణ అక్షర దర్బార్ కు వివరించాడు. గత నెల రోజుల క్రితం పోలు పై విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి కింద పడటంతో.. తీవ్ర గాయాలపాలయ్యాడు. బాధితున్ని హైదరాబాద్ ఒక ప్రైవేట్ కార్పొరేట్ ఆసుప త్రిలో. వైద్యం అందించారు సుమారు 15 లక్షల వరకు ఖర్చయింది. కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిం చలేక బాధితున్ని వరంగల్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. అతని వైద్యం కోసం అతనికి సంబంధించిన 20 గుంటల వ్యవసాయ భూమిని అమ్మి వైద్యం చేయిస్తున్నారు.. ప్రస్తుతం అంజి పరిస్థితి ఆందోళన కారణంగా ఉందని బాధితుడు కోమాలో ఉన్నట్లు అతని సోదరుడు కృష్ణ తెలిపారు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన అంజి మొట్లపల్లి సబ్ స్టేషన్ లో అన్ మ్యానడ్ కార్మికుని గా గత కొన్ని సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నాడు. అంజి తండ్రి నాగయ్య సైతం అనారో గ్యంతో మంచానా పడి దీనస్థితిలో ఉన్నాడు. తమ్ముడు వైద్యం కోసం అన్న కృష్ణ గత నెల రోజుల నుండి ప్రయత్నం చేస్తున్నాడు. అంజి వైద్యం కోసం పలువురు దాతలు ఆర్థిక సహాయం చేశారు కానీ ఆరోగ్యం కుదుటపడకపోగా గత రెండు రోజుల నుండి వరంగల్ మెడికేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లడంతో ఆ కుటుంబం ఆందోళన చెందుతున్నారు. అంజి వైద్యం కోసం దాతలు ముందుకు వచ్చి అతనికి ప్రాణ భిక్ష పెట్టాలని అంజి కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# భువనేశ్వర్ లో ఒక్కరోజు శాస్త్రవేత్తలుగా గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు



అక్షరదర్బార్, మహబూబాబాద్ : ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ పట్నంలో జరిగిన సైన్స్ వేడుకల్లో 14 చెందిన గీతాంజలి స్కూల్ విద్యార్థులు ఒక్కరోజు శాస్త్రవేత్తలుగా పాల్గొని తమ నైపుణ్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల సైన్స్ గొప్పతనం శాస్త్రవేత్తల గొప్పతనం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీ ఎస్ ఐ ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ భువనేశ్వర్ ఒడిశా డైరెక్టర్ గీతాంజలి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

సుదూరం నుంచి ఈ రాష్ట్రానికి విచ్చేసి సైన్స్ గొప్పతనాన్ని తెలుసుకున్న విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం గీతాంజలి హై స్కూల్ డైరెక్టర్ కె రామకృష్ణ , వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్  మమత ఉపాధ్యాయ బృందం పిల్లలకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజ్ఞాన క్షేత్రాన్ని సందర్శించిన విద్యార్థులు పదవ తరగతి మంజునాథ్ సైఫ్ ఉల్ అర్మాన్ మనీ చుహన్ సాత్విక్ విష్ణువర్ధన్ చౌదరి కీర్తన్ 8వ తరగతి, గైడ్ టీచర్ కొమ్ము వేణు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట : బీజేపీ

- బీజేపీలో బీసీలకు ప్రాధాన్యం
- స్థానిక ఎన్నికల్లో 42 కోటా కేటాయిస్తాం..
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

రాంచందర్ రావు

అక్షరదర్బార్, హైదరాబాద్ : ప్రధాని మోదీ చిత్త శుద్ధితో బీసీల కోసం పనిచేస్తున్నారని, మోదీ స్ఫూర్తితోనే తెలంగాణలో బీజేపీ బీసీలకు ప్రాధాన్యం ఇస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పష్టం చేశారు. బీసీ కమిషన్ తీసుకొచ్చింది మోదీనేనని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో నాటి సీఎం కేసీఆర్గ ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు కేటాయిస్తామన్నారని, కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. కేసీఆర్ సమగ్ర కుల సర్వే చేపట్టి కూడా, వాటిని నివేదిక బయట పెట్టలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కానీ.. కేసీఆర్ 52 శాతం మంది కంటే ఎక్కువగా ఉన్నారని అసెంబ్లీలో నోరుజారారని, వెంటనే సముదాయించుకుని కేవలం 38 శాతం మాత్రమే బీసీలు ఉన్నారని చెప్పాలని చూసి దొరికిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన రాష్ట్రంలోని కొన్ని మండలాల్లో జరగనే లేదని ఆరోపించారు. ఎలా పూర్తి చేశారో ఎవరికి తెలియదని అభిప్రాయపడ్డారు. నిజంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయటపెట్టలేదని నిలదీశారు.



అందుకే కేంద్ర ప్రభుత్వం, జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టనుందనని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామన్నారు. 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.

# జర్నలిస్టులు విశ్లేషణాత్మక వార్తలను రాయాలి

– జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

అక్షరదర్బార్, వరంగల్ : పాత్రికేయులువిశ్వసనీయతతో కూడిన విశ్లేషణాత్మక వార్తలను రాయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని కరీమాబాద్ లో గల తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహించిన వృత్తి నైపుణ్యత శిక్షణ  ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ నిజనిర్ధారణ జర్నలిజంలో ఒక ముఖ్యమైన భాగమని, జర్నలిస్టులు కచ్చితంగా నిజాలను నిర్ధారించుకున్న తర్వాతే నిర్భయంగా వార్తలు రాయాలన్నారు.  జర్నలిస్టులు వార్తల గురించి సమగ్ర పరిశోధన చేసి మూలాలను తనిఖీ చేసి, సమాచారం ఖచ్చితత్వాన్ని నిర్ధారించి తదుపరి వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన నియమాలను పాటించాలన్నారు. ఖచ్చితమైన నమ్మదగిన సమాచారం అందించడం ద్వారా జర్నలిస్టు సమాజానికి సేవ చేసిన వారు అవుతారు అన్నారు. నైతిక విలువలు పారదర్శకత కలిగిన వార్తలు రాసినప్పుడే జర్నలిస్టులపై ప్రజలకు గౌరవం పెరుగుతుందన్నారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వార్తల సేకరణ సులభమవుతుందన్నారు. భవిష్యత్తులో పత్రికల నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించనుందన్నారు. జెడ్పి సీఈఓ రామిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తూ వార్తలు సేకరించాలన్నారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండాలని తెలిపారు.రెండో రోజు జరిగిన శిక్షణ తరగతుల్లో 99 టీవీ స్టేట్ బ్యూరో తోట భావనారాయణ గ్రామీణ వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియాపై వివరించారు. పరిశోధనాత్మక కథనాల చీఫ్ ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి పరిశోదాత్మక కథనాలు, నేర వార్తలు, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్ తదితర అంశాల గురించి కూలంకశంగా వివరించగా, దిశ దినపత్రిక చీఫ్ ఎడిటర్ మార్కండేయ వార్త కథనాలు, ప్రత్యేక కథనాలను రాసే సమయంలో పరిగణలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి వివరంగా తెలిపారు. అనంతరం  శిక్షణ తరగతులకు హాజరైన పాత్రికేయులకు ముఖ్య అతిథులు ధ్రువ పత్రాలను అందజేశారు.




ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, మేనేజర్ శైలేష్ రెడ్డి, డబ్ల్యూజేఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, డీపీఆర్ ఓ  అయూబ్ అలీ, తాళ్ల పద్మావతి విద్యా సంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్ డాక్టర్ వరుణ్, పాత్రికేయులుతదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

అక్షర దర్బార్, మహబూబాబాద్ : జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించారు. మొత్తం 169 దరఖాస్తులు అందగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యల నిమిత్తం ఆదేశించారు. భూ సమస్యలు ప్రధానం : ప్రజావాణిలో అధిక శాతం భూములకు సంబంధించిన ఫిర్యాదులే ఉన్నాయి. సీరోలు మండలం, కాంపెల్లి గ్రామానికి చెందిన పుల్సాని రజిత, శశిరేఖ తమ భూమిని పీఓబీ ( ప్రొహిబిటెడ్ అక్యూపేషన్స్ ఆఫ్ బిల్డింగ్స్ ) జాబితా నుండి తొలగించి న్యాయం చేయాలని కోరారు. గార్ల మండలం, మర్రిగూడెంకు చెందిన భూక్య కిషన్, సర్వే శాఖ అనుమతి ఉన్నప్పటికీ, తన



భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి అడ్డంకులు ఎదురవుతున్నాయని, అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, నేరెడ గ్రామానికి చెందిన రైతులు 1970-72 సంవత్సరంలో తమకు కేటాయించిన భూములకు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని, తమ పేర్లు రెవెన్యూ రికార్డుల నుండి తొలగించబడ్డాయని, న్యాయం చేయాలని కోరారు. ఇతర ముఖ్య వినతులు జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా ఎంపికైన విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలల్లో తక్షణ ప్రవేశాలు కల్పించాలని, వారికి పుస్తకాలు, ఇతర వస్తువులను ఉచితంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. బయ్యారం గ్రామ పంచాయతీకి చెందిన సిరిగద్దె మంజుల, తన భర్త మరణించినందున బయ్యారం గ్రామ పంచాయతీలో నైట్ వాచ్‌మెన్ పోస్ట్ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి సీఈఓ పురుషోత్తం, డీఆర్‌డీఓ మధుసూధనరాజు, డీఎం ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ సహా పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అదనపు కలెక్టర్లు హామీ ఇచ్చారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం



అక్షర దర్బార్, కాటారం  : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నూతనంగా నియమితులైన పంతకాని తిరుమల-సమ్మయ్య లను సోమవారం ఆదర్శ నగర్ లోని వారి స్వగృహంలో కాటారం మండల కేంద్రంలోని కిరాణా వర్తక సంఘం సభ్యులు పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా  వర్తక సంఘం అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా మార్కెట్ చైర్ పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్యకు శుభాకాంక్షలు తెలుపుతూ వీరు భవిష్యత్తులో మరిన్ని  పదవులు అధిరోహించాలని  ఆకాంక్షించారు. కాటారం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని,గోదాం లను,ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ కు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా చూడాలని, వ్యవసాయ మార్కెట్ ఇంకా అభివృద్ధి పథంలో నడవడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘ ప్రధాన కార్యదర్శి రత్న రవి,వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు గంగిరెడ్డి లచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడు కట్ల రాజయ్య, వర్తక సంఘం సబ్యులు బీరెల్లి రమేష్, శాన్వి సూపర్ మార్కెట్ రాజు, వంశీ, అల్లాడి ఓం ప్రకాష్, అల్లాడి కిరణ్ కుమార్, రమేష్, దారం నంద కిషోర్, బాసాని రవి, ఎస్ మార్ట్ రవి, చిట్టూరీ శ్రీనివాస్, ముక్క శ్రీనివాస్, ఉప్పుల గోవర్ధన్, దారం నగేష్ కుమార్, సంతోషం ప్రవీణ్ రెడ్డి, శెనిగరం మల్లారెడ్డి, చీర్ల రమేష్ పాల్గొన్నారు.

## పనులు త్వరగా పూర్తి చేయాలి

- అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

అక్షరదర్బార్, హనుమకొండ: పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, మహిళా కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి భవనాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులపై ఆ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, మహిళా కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి భవనాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి గురించి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఈఈ  ఆత్మారాం, డీఈలు, ఏఈలు  కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ  పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కొత్తగా చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మిగిలిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో డీఈలు శ్రీనివాసరావు, జయశంకర్, శిరీష, యుగంధర్, ఏఈలు పాల్గొన్నారు.

